ఓపెన్ ప్రవేశాలకు గడువు పెంపు

దండేపల్లి, జనవరి 9 : 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ పదవ, ఇంటర్‌లో ప్రవేశాలకు ఈ నెల 11లోగా దరఖాస్తు చేసుకోవాలని దండేపల్లి ఉన్నత పాఠశాల సమన్వయకర్త బీసగోని శంకర్‌గౌడ్, సహాయ సమన్వయకర్త సంఘర్స్ రాజేశ్వర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధ్రువీకరణ పత్రాలతో మీసేవా, టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల్లో ఫీజు చెల్లించి రసీదు పొందాలన్నారు. వివరాలకు 8309769067లో సంప్రదించాలన్నారు.

నేటి నుంచి పత్తి కొనుగోళ్లు నిలిపివేత

చెన్నూర్, జనవరి 9: చెన్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో సీసీఐ ద్వారా బుధవారం నుంచి పత్తి కొనుగోళ్లను నిలిపి వేస్తున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి పీ రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూర్ పట్టణంలోని నాలుగు జిన్నింగ్ మిల్లుల్లో పత్తి నిల్వలు ఎక్కువగా ఉన్నందున, కొనుగోలు చేసిన పత్తిని నిల్వ చేసేందుకు స్థలం లేని కారణంగా పత్తికొనుగోళ్లను నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు. పత్తి కొనుగోళ్లను తిరిగి ఈ నెల 17న ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని చెన్నూర్, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాల రైతులు గమనించాలని కోరారు.

ముగ్గుల పోటీలు

జైపూర్, జనవరి 9: తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ (టీఎస్ఎఫ్‌డీసీ) ఆధ్వర్యంలో మండలంలోని ముదిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని 'పర్యావరణం-సంక్రాంతి సంప్రదాయం' అనే అంశంపై విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి, ముదిగుంట సర్పంచ్ దుగుట జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయినులు బీ విజయదుర్గ, పీ శ్రీలత న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్‌లు జీ సురేశ్ కుమార్, ఈ లక్ష్మణ్, ఇన్‌చార్జి హెచ్ఎం పవన్, ఫీల్డ్ అసిస్టెంట్లు, వాచర్ శ్రీనివాస్, రాజేశ్, శంకర్, సాయి కిరణ్, మొండి, షాహిద్, సాయి పాల్గొన్నారు.

డెంగీతో కూలీ మృతి

మృతదేహాన్ని సందర్శించి వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్ విశ్వంభర్

భీమారం, జనవరి 9: భీమారంలోని లంబాడీ తండాకు చెందిన యువ కూలీ పల్ల లక్ష్మణ్ (32) డెంగీతో మృతి చెందాడు. లక్ష్మణ్ 14 రోజులుగా జ్వరంతో బాధ పడుతున్నాడు. జ్వరం వచ్చిన ఆరు రోజులకు వైద్య పరీక్షలు చేయించుకోగా, డెంగీగా తేలింది. దీంతో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో మూడు రోజుల పాటు వైద్యం చేయించుకున్నాడు. అక్కడి వైద్యులు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తీసుకెళ్లాలని సూచించగా, అక్కడికి సోమవారం ఉదయం అంబులెన్స్‌లో తరలించారు. ఇక్కడ వెంటిలేటర్ బెడ్లు ఖాళీ లేవని, గాంధీ దవాఖానకు వెళ్లాలని నిమ్స్ వైద్యులు సూచించారు. ఇక గాంధీ దవాఖానకు తీసుకెళ్లగా, అక్కడ సోమవారం రాత్రి మృతి చెందాడు. లక్ష్మణ్‌కు భార్య సంధ్యతో పాటు కుమారుడు పల్లా గణేశ్, కూతురు శరణ్య ఉన్నారు. తహసీల్దార్ విశ్వంభర్, మాజీ జడ్పీటీసీ జర్పుల రాజ్‌కుమార్ నాయక్ లక్ష్మణ్ మృతదేహానికి నివాళులర్పించారు.

ఫర్టిలైజర్ షాప్ తనిఖీ

జన్నారం, జనవరి 9 :మండల కేంద్రంలోని వెంకటరమణ ఫర్టిలైజర్ షాపును ఏవో సంగీత తనిఖీచేశారు. షాప్‌లోని స్టాక్ రిజిష్టర్, బిల్‌బుక్, పెండింగ్ డీడీలు ఉం టే పూర్తి చేసుకోవాలని షాప్ యజమాని గుండ ప్రభాకర్‌కు సూచించారు.

అప్రెంటిస్‌షిప్ మేళాకు విశేష స్పందన

- 95 మందికి వివిధ కంపెనీల్లో అప్రెంటిస్‌షిప్‌నకు అవకాశం
- శ్రీరాంపూర్ ఐటీఐ ప్రిన్సిపాల్ చందర్

శ్రీరాంపూర్, జనవరి 9 : శ్రీరాంపూర్ ప్రభుత్వ ఐటీఐలో మంగళవారం నిర్వహించిన అప్రెంటిస్‌షిప్ మేళాకు విశేష స్పందన లభించింది. ప్రిన్సిపాల్ ఎం చందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అప్రెంటిస్‌షిప్ మేళాకు హైదరాబాద్ నుంచి వివిధ కంపెనీలు స్కైండర్ ఎలక్ట్రికల్, ఆదర్శ మారుతి, వీఎంఆర్ వర లక్ష్మి ఫౌండేషన్ కంపెనీల అధికారులు పాల్గొని అప్రెంటిస్‌షిప్ మేళాలో పాల్గొని పలు ట్రేడ్‌లలో విద్యార్థులను ఎంపిక చేసుకున్నారని చెప్పారు. 156 మంది విద్యార్థులు మేళాలో పాల్గొన్నారని చెప్పారు. 95 మంది వివిధ ట్రేడ్‌ల అప్రెంటిస్‌షిప్‌నకు ఎంపికయ్యారని వివరించారు. స్కైండర్ ఎలక్ట్రికల్‌లో 72 మంది, ఆదర్శ మారుతిలో 23 మంది ఎంపికయ్యారని పేర్కొన్నారు. విద్యార్థులు అప్రెంటిస్‌షిప్ చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలని సూచించారు. దేశంలో ఏ కంపెనీలోనైనా ఐటీఐ ట్రేడ్ పూర్తి చేసిన అభ్యర్థులను తప్పని సరిగా ఉద్యోగాల్లో నియమించుకోవాల్సి ఉందన్నారు. స్కిల్డ్ వర్కర్స్‌గా నియామకం అయి, వివిధ హోదాల తర్వాత అర్హతను బట్టి అధికారుల వరకు ఎదుగుదల ఉంటుందని చెప్పారు.

మాట్లాడుతున్న శ్రీరాంపూర్ ఐటీఐ ప్రిన్సిపాల్ చందర్

అప్రెంటిస్‌షిప్ మేళాలో పాల్గొన్న విద్యార్థులు

ఘనంగా భీమ దేవర జెండా పండగ

భీమ దేవర జెండాను ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న గిరిజనులు

కోటపల్లి, జనవరి 9 : మండలంలోని లింగన్నపేటలో భీమ దేవర జెండా పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీల ఐక్యతను చాటే భీమదేవర జెండాను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. వారం రోజుల పాటు గిరిజన గ్రామాల్లో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు గిరిజన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగన్నపేట సర్పంచ్ దాగామ రాజు, గిరిజన నాయకులు, యువకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులు అందజేస్తున్న నాయకులు

దండేపల్లి, జనవరి9: దండేపల్లి మండలంలోని రెబ్బెనపెల్లికి చెందిన గొల్ల పూర్ణచందర్ ఇల్లు ఇటీవల సిలిండర్ లీకేజీతో పూర్తిగా కాలిపోయింది. శ్రీ శివసాయి గణేశ్ సేవా సమితి ఆధ్వర్యం లో రూ.5వేల ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులు, దుప్పట్లు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందుల కల్యాణి, నాయకులు కందుల అశోక్, సేవా సమితి అధ్యక్షుడు పాటిబండ్ల ప్రసన్న, , శ్రీరామమూర్తి, సుమలత, ప్రభాకర్, శ్రీనివాస్, వినోద్, తదితరులున్నారు.

పత్తి మిల్లులో అగ్ని ప్రమాదం

కాలిపోయిన పత్తిని ఏరుతున్న కూలీలు

చెన్నూర్ రూరల్, జనవరి 9: మండలంలోని కిష్టంపేట గ్రామంలోని జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం జరిగింది. మంగళవారం ఉదయం పత్తిని సరిచేసే డోజర్ పైపు కాలి పోవడంతో ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. స్థానిక సిబ్బంది చెన్నూర్ నుంచి ఫైర్ ఇంజిన్ అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. సుమారుగా 5 క్వింటాళ్ల వరకు పత్తి కాలిపోయిందని మార్కెట్ కమిటీ కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

- బెల్లంపల్లి వన్‌టౌన్ సీఐ బన్సీలాల్

బెల్లంపల్లిరూరల్ : బైక్‌లకు నంబర్లు రాయిస్తున్న సీఐ బన్సీలాల్

బెల్లంపల్లిరూరల్, జనవరి 9: వాహనదారులు రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేదంటే కేసులు నమోదు చేస్తామని వన్‌టౌన్ సీఐ బన్సీలాల్ హెచ్చరించారు. బెల్లంపల్లి పట్టణకేంద్రంలో మంగళవారం వన్‌టౌన్ సీఐ బన్సీలాల్,ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ధృవీకరణ పత్రాలు లేని వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్,నిబంధనల ప్రకారం నంబర్ ప్లేట్లు లేని వారిపై వాహనదారులపై కేసులు నమోదు చేసి, జరిమానాలు విధించారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలకు పోలీసులు దగ్గరుండి పేయింట్స్‌తో నంబర్లు వేశారు. ఈ సందర్భంగా సీఐ బన్సీలాల్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా వాహన ధృవీకరణ పత్రాలను కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి వాహనాలను ఇవ్వద్దన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం, నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలను నడపడం, మద్యం సేవించి వాహనాలను నడపితే కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నంబర్ ప్లేట్స్ లేకుండా తిరిగిన 7 బైక్ లను సీజ్ చేయడంతో పాటు 67 ఈ-చలాన్స్, 1 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బెల్లంపల్లిటూటౌన్ పరిధిలో..

బెల్లంపల్లిటూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాల్‌టెక్స్ ఫ్లైవర్‌బ్రిడ్జిపై మంగళవారం టూటౌన్, తాళ్లగురిజాల ఎస్ఐలు డీ రమేశ్, జీ నరేశ్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ధ్రువీకరణ, ఇన్సూరెన్స్ పత్రాలతో పాటు నంబర్‌ప్లేట్స్ సక్రమంగా లేని వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేశారు. తనిఖీల్లో నంబర్‌ప్లేట్స్ లేకుండా పట్టుబడ్డ 25 బైక్ లను సీజ్ చేయడంతో పాటు 20 ఈ-చలాన్ కేసులను నమోదు చేసినట్లు టూటౌన్ ఎస్ఐ డీ.రమేశ్ తెలిపారు. వాహన పత్రాలు లేకుండా, మద్యం తాగి వాహనాలు నడిపితే వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రమేశ్ హెచ్చరించారు.

రామకృష్ణాపూర్‌లో 13 బైక్‌లు సీజ్...

మందమర్రి, జనవరి 9: రామకృష్ణాపూర్ పట్టణంలో మందమర్రి సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రధాన కూడళ్లు, క్యాతనపల్లి రైల్వే గేట్ సమీపంలో రహదారిపై పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 13 బైక్‌లను సీజ్ చేశారు. హెల్మెట్ ధరించని, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేని వాహనదారులపై కేసులు నమోదు చేశారు. సీఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంగించిన 42 వాహనాలకు చాలెన్ ద్వారా జరిమానా విధించడంతో పాటు మద్యం సేవించి వాహనం నడిపిన ఒకరి పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వాహన దారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ చంద్రకుమార్, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, కాసిపేట ఎస్ఐ గంగారాంతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ, ఎస్ఐలు

సమస్యల పరిష్కారానికి కృషి

వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ కమిషనర్ భుజంగరావు

బెల్లంపల్లి, జనవరి 9: మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ భుజంగరావు అన్నారు. మంగళవారం ఆయన వార్డులోని కాంట్రాక్టర్ బస్తీలో పర్యటించారు. మురుగు కాలువ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. రామాటాకీస్ లైన్‌లో చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటానన్నారు. యూనియన్ బ్యాంక్ సులభ్‌కాంప్లెక్స్‌ను వెంటనే వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలిపాక శ్రీనివాస్, పోచంపల్లి హరీశ్, అంతరగిరి శంకరయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

మళ్లీ క్యాంపునకు తరలిన కౌన్సిలర్లు

- రేపు అవిశ్వాస తీర్మానంపై సమావేశం

మంచిర్యాలటౌన్, జనవరి 9: మంచిర్యాల మున్సిపల్ కౌన్సిలర్లు మళ్లీ క్యాంపునకు వెళ్లారు. మంగళవారం ఉదయం మంచిర్యాల నుంచి బయలుదేరిన 26మంది కౌన్సిలర్లు హైదరాబాద్ శివారులోని రిసార్ట్‌కు చేరుకుని అక్కడ బసచేశారు. ఈ నెల 11న నిర్వహించే అవిశ్వాస తీర్మాణ సమావేశానికి నేరుగా హాజరు అయ్యేవిధంగా వారు ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు పలువురు కౌన్సిలర్లు పేర్కొన్నారు. గతనెల 15న మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంటా రాజయ్య, వైస్‌చైర్మన్ గాజుల ముఖేశ్‌గౌడ్‌లపై మెజార్టీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మంచిర్యాల మున్సిపాలిటీలో 36 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో 26 మంది సంతకాలు చేసిన నోటీసు కాపీని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు అందజేశారు. గత నెల 15 తేదీనేనే కౌన్సిలర్లు క్యాంపు రాజకీయాలకు తెరలేపగా రెండు, మూడురోజుల వ్యవధిలోనే మంచిర్యాల శివారులోని ఓ గార్డెన్స్‌లోకి శిబిరాన్ని తరలించారు. అవిశ్వాస తీర్మానానికి ఈ నెల 11న సమావేశం ఏర్పాటుచేయడంతో గడువు సమీపిస్తున్న సందర్భంగా మరోమారు దూరప్రాంతంలోని శిబిరానికి వెళ్లాలని నిర్ణయించారు.

నస్పూర్ మున్సిపాలిటీలో..

నస్పూర్, జనవరి 9: నస్పూర్ మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు క్యాంపునకు తరలివెళ్లారు. చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని గత సంవత్సరం డిసెంబర్ 18న మంచిర్యాల కలెక్టర్‌కు కాంగ్రెస్ కౌన్సిలర్లు వినతిపత్రం అందజేశారు. ఈ నెల 12న నస్పూర్ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు హైదరాబాద్ క్యాంపునకు తరలివెళ్లారు. మున్సిపాలిటీలో మొత్తం 25 మంది కౌన్సిలర్లు ఉండగా, అసెంబ్లీ ఎన్నికల తర్వాత 9 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లతో పాటు ఎన్నికల్లో బీఎస్పీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ కాంగ్రెస్‌లో చేరారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి 17 మంది కౌన్సిలర్లు కాగా, ఇద్దరు సీపీఐ మద్దతుదారులతో కలుపుకుని కాంగ్రెస్ బలం 19కి చేరింది. ఈనెల 12న అవిశ్వాస తీర్మానం ఉండడంతో కౌన్సిలర్లను క్యాంపునకు తరలించారు.

బ్యాడ్మింటన్‌లో జిల్లా క్రీడాకారుడి ప్రతిభ

రాజలింగును అభినందిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల అర్బన్, జనవరి 9 : హైదరాబాద్‌లో ఈ నెల 4 నుంచి 7వ తేదీ వరకు జరిగిన మాస్టర్స్ రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో జిల్లాలోని మందమర్రికి చెందిన సీనియర్ మాస్టర్స్ క్రీడాకారుడు పల్లెం రాజలింగు 75 ప్లస్ సింగిల్స్, డబుల్స్ విభాగంలో ఫైనల్‌కి చేరుకొని విన్నర్‌గా నిలిచి రెండు గోల్డ్ మెడల్స్ సాధించి ట్రోఫీ కైవసం చేసుకున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎడ్ల మహేశ్, ప్రధాన కార్యదర్శి పులూరి సుధాకర్ మంగళ వారం తెలిపారు. మెడల్స్ సాధించిన రాజలింగును మంగళవారం కలెక్టర్ బదావత్ సంతోష్ అభినందించారు. మార్చిలో హర్యానాలో జరుగనున్న మాస్టర్స్ బ్యాడ్మింటన్ జాతీయ స్థాయి పోటీల్లో రాజలింగు తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొంటారని అసోసియేషన్ నాయకులు తెలిపారు.

ఆన్‌లైన్ నమోదు పరిశీలన

పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్

కాసిపేట, జనవరి 9 : కాసిపేట మండల పరిషత్ కార్యాలయం, తహసీల్ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన ఆన్‌లైన్ వివరాల నమోదు కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాహుల్ పరిశీలించారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తుండగా ప్రక్రియను అదనపు కలెక్టర్ రాహుల్ పర్యవేక్షించి, డాటా ఎంట్రీ చేసే విధాన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఏ అలీం, తహసీల్దార్ భోజన్న, ఎంపీవో నాగరాజు పాల్గొన్నారు.

ఊరూరా రాములోరి అక్షింతల వితరణ

దండేపల్లి : చెల్కగూడలో శ్రీరామ మందిర అక్షింతలతో భక్తులు

చెన్నూర్ టౌన్ : శబరీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అక్షింతలతో భక్తుల పూజలు

దండేపల్లి, జనవరి 9: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్యలోని శ్రీరామ మందిర అక్షింతలు మంగళవారం చెల్కగూడకు చేరుకున్నాయి. గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. ప్రతి ఇంటికీ అక్షింతలతో పాటు రామమందిర చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాడి తిరుపతి, పత్తి పాక శ్రీనివాస్, గ్రామస్తులున్నారు.

చెన్నూర్ టౌన్, జనవరి 9 : చెన్నూర్‌లోని ఎమ్మెల్యే కాలనీలో మంగళవారం ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేశారు. కాలనీకి చెందిన ముదిరాజ్ కులస్తులు శోభాయాత్రగా జగన్నాథాలం, శబరీ ఆంజనేయ స్వామి ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీలో ఇంటింటికీ అక్షింతలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు గెరెల్లి మల్లయ్య, నెన్నెల సమ్మయ్య, గడ్డం మధునేశం, సుంకరి సత్యం, నెన్నెల సత్యం, నెన్నెల రాజన్న, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి, జనవరి 9: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామంలో హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించిరు. అనంతరం అక్షింతలను పంపిణీ చేశారు.

చెన్నూర్ రూరల్, జనవరి 9: మండలంలోని కిష్టంపేట, లింగంపల్లి, నాగాపూర్, ఆస్నాద్‌లో శోభాయాత్ర నిర్వహించారు.

నెన్నెల,జనవరి 9 : మండలంలోని నందులపల్లి, చిన్నవెంకటాపూర్, బొప్పారం గ్రామాల్లో అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు పంపిణీ చేశారు.

కాసిపేట, జనవరి 9 : మండలంలోని సోమగూడెం భరత్ కాలనీ గ్రామంలో శ్రీరామ అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు పంపిణీ చేశారు.

సీసీసీ నస్పూర్, జనవరి 9: సీసీసీ నస్పూర్‌లోని గాయత్రీ నగర్‌లో ఆయోధ్య రాముని అక్షింతలను విశ్వహిందూ సేవక్ సమాజ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు.

టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ విడుదల

కాసిపేట : క్యాలెండర్, డైరీని విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

కాసిపేట, జనవరి 9 : కాసిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. దేవాపూర్, ధర్మారావుపేట కాంప్లెక్స్ హెచ్ఎంలు రాథోడ్ రమేశ్, సుధాకర్ నాయక్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వేల్పుల కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు, సీఆర్పీలు మంథెన రమేశ్, మడావి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కన్నెపల్లిలో..

క్యాలెండర్లను విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

కన్నెపల్లి, జనవరి 9 : కన్నెపల్లిలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్లను హెచ్ఎం కజ్జం రమేశ్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, పీఆర్సీని విడుదల చేయాలని, 3 డీఏలను వెంటనే ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీరాములు, రాజేశ్వర్, సభ్యులు సతీశ్, కార్తిక్, మోహన్, విజయలక్ష్మి, మాలతి, ఉపాధ్యాయులున్నారు.

తెలంగాణ ప్రభుత్వము
దేవాదాయ ధర్మాదాయశాఖ
శ్రీ నాగోబా దేవాలయము, కేస్లాపూర్ గ్రా॥, ఇంద్రవెల్లి మం॥, ఆదిలాబాద్ జిల్లా

లేఖ సంఖ్య: 02/2024 తేది: 08-01-2024

బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు మరియు భక్తులకు తెలియజేయునది ఏమనగా! శ్రీ నాగోబా దేవాలయము, కేస్లాపూర్ గ్రా॥, ఇంద్రవెల్లి మం॥, ఆదిలాబాద్ జిల్లా నందు తేది: 09.02.2024 నుండి తేది: 15.02.2024 వరకు జరుగు శ్రీ నాగోబా జాతర సందర్భముగా తాత్కాలికముగా 1.తైబజార్ నిర్వహించుహక్కు 2.వాహన పార్కింగ్ నిర్వహించుకొను హక్కు, 3.విద్యుత్ కనెక్షన్ ఇచ్చుకునే హక్కు, 4. ప్యాలాలు, పుట్నాలు అమ్ముకునే హక్కు 5. కొబ్బరి ముక్కలు ప్రోగుచేసుకొను హక్కు తేది: 17.01.2024 బుధవారము రోజున ఉదయము 11.00 గంటలకు సదరు దేవాలయము వద్ద బహిరంగ వేలం పాట జరుగును. కావున ఆసక్తి గలవారు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము. ఇతర వివరములకు దేవాలయ కార్యాలయములో సంప్రదించగలరు. సం/- కార్యనిర్వహణాధికారి 9966889222

సింగరేణి

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి

సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జీఎం

శ్రీరాంపూర్, జనవరి 9 : సైబర్ మోసాలకు గురికాకుండా అధికారులు, కార్మికులు అప్రమత్తంగా ఉండాలని శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి కోరారు. మంగళవారం జీఎం ఆఫీస్‌లో అధికారులకు జాతీయ సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం సంజీవరెడ్డి, డీజీఎం(ఐటీ) కార్పొరేట్ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ కోలిండియా బొగ్గు పరిశ్రమల్లో సైబర్ మోసాలను అరికట్టేందుకు మినిస్ట్రీ ఆఫ్ కోల్, హోం అఫైర్స్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు జాతీయ సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టోటూజీఎం కే రఘుకుమార్, ఏజీఎం మురళీధర్, ఏజెంట్లు గోపాల్‌సింగ్, డీవైజీఎం అరవిందరావు, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, మేనేజర్లు పాల్గొన్నారు.

వైద్య సదుపాయాలు మెరుగుపర్చాలి

శ్రీరాంపూర్, జనవరి 9 : సింగరేణి ఏరియా దవాఖానల్లో వైద్య సదుపాయాలపై యాజమాన్యం, ఉన్నతాధికారులు గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించాలని ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీసైదా పేర్కొన్నారు. మంగళవారం రామకృష్ణాపూర్ ఏరియా దవాఖానను ఆయన సందర్శించారు. వైద్యం పొందుతున్న కార్మికులను సౌకర్యాలపై, అందిస్తున్న వైద్యంపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దవాఖానల్లో కార్మికులకు అందిస్తున్న వైద్యం, వైద్య సదుపాయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గని ప్రమాదాలు, తదితర ప్రమాదాల్లో గాయపడిన కార్మికులకు నామమాత్రంగా వైద్యం అందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని, కార్మికుడి ఆరోగ్య పరిస్థితిని బట్టి కార్పొరేట్ దవాఖానలకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి నర్సింగరావు, రీజియన్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం కార్యదర్శి అప్రోజ్‌ఖాన్, నాయకులు రమణ, దేవేందర్ పాల్గొన్నారు.

క్యాలెండర్ విడుదల

క్యాలెండర్ విడుదల చేస్తున్న అధికారులు

జైపూర్, జనవరి 9: జైపూర్‌లో సింగరేణి విద్యుత్ కేంద్రంలో మంగళవారం జీఎం బస్వీరెడ్డి అధికారులతో కలిసి క్యాలెండర్ విడుదల చేశారు. ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేసి జైపూర్ విద్యుత్‌కేంద్రాన్ని దేశంలోనే అత్యుత్తమ ప్లాంట్‌గా నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పీసీఎస్ శ్రీనివాసులు,